ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: స్పందనలో అందిన అర్జీల పరిష్కారం అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ యూస్రీ రాణి, ఐటీడీఏ పీవో జి.శ్రీనుకుమార్, జెడ్పీ సీఈవో రవికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, డీఈవో ఆర్‌ఎస్.గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.శ్యామ్‌బాబు, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాలరావు తదితరులు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్బాబు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో అర్జీదారుల సమస్యల పరిష్కారం సంతృప్తి స్థాయిలో ఉండేలా అధికారులు పనిచేయాలన్నారు. స్పందనలో అందిన ప్రజాసమస్యలను పారదర్శకతతో క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలన్నారు. అర్జీదారులు అందించిన విజ్ఞప్తులకు సంబంధించి అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో 24 గంటలు, 48 గంటల లోపు పరిష్కరించే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్ళకుండా పరిష్కరించాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్, రీ-ఓపెనింగ్ కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో ఆర్ అండ్ ఆర్, పెన్షన్లు, స్థానిక సమస్యలకు సంబంధించినవి, స్పందన ద్వారా ప్రజల ను ంచి అందిన విజ్ఞప్తుల్లో కొన్ని ఇలా ఉన్నాయన్నారు. జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామానికి చెందిన రైతులు సాయిల సత్యనారాయణ, దూదిపాల రామకృష్ణ, మానికల వీర్రాజు, నరదల పేర్రాజు తదితరులు అర్జీ ఇస్తూ ఎస్టీ, బీసీ, ఓసీ, సన్న, చిన్నకారు రైతులమైన తమకు కొద్దిపాటి భూములన్నాయని, అవి తమ స్వాధీనంలో ఉన్నాయన్నారు. అయితే, వాటికి పట్టాదారు పుస్తకాలు లేవని తెలిపారు. తమ గ్రామంలో కొందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని, ఈనాం భూముల్లో ఎన్నో ఏళ్ళుగా పట్టాదారు పాస్ పుస్తకాలు రాకుండా అడ్డుకున్నారని, వీటిని వెంటనే ఇప్పించాలని జేసీకి విన్నవించారు. జంగారెడ్డిగూడెం మండలం రామునికుంట చెరువు ప్రాంత ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల విద్యాకమిటి చైర్మన్ మర్రివలస సింహాచలం, కార్యవర్గ సభ్యులు అర్జీనిస్తూ తమ స్కూలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి పక్కనున్న ఖాళీ స్థలం అన్యాక్రాంతం కాకుండా పాఠశాల క్రీడా స్థలంగా కేటాయించాలని కోరారు. వేలేరుపాడు మండలం కట్కూరు గ్రామస్తులు వి.లక్ష్మీదేవి, గంగిరెడ్డి, లింగారెడ్డి, రామిరెడ్డి తదితరులు వినతి పత్రం సమర్పిస్తూ తమకు పునరావస కాలనీ జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామంలో ఇచ్చారని, ఆ గ్రామానికి ఇప్పటి వరకు సీసీ రోడ్డు, గ్రావెల్ పనులు పూర్తి కాలేదని, వాటిని వెంటనే పూర్తి చేయించాలని కోరారు. తమ గ్రామంలోని కొందరికి ఇంకా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వేయలేదని, త్వరగా వేయించాలని కోరారు. కామవరపుకోట మండలం జోగిడిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మీనారాయణ వినతి పత్రం ఇస్తూ ప్రస్తుతం కమ్యూనిటీ హాలు వద్ద నడుస్తున్న ఎంపీపీ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, అందువల్ల దీని పక్కన గల ఖాళీ స్థలంలో ప్రాథమిక పాఠశాలను నిర్మించేందుకు స్థలాన్ని మంజూరు చేయించాలని కోరారు.

స్పందన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్పందన కార్యక్రమానికి అర్జీలు సమర్పించడానికి జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్‌లోని జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కామవరపుకోట, కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల, టి.నర్సాపురం, కుకునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల నుంచి 1200 మంది అర్జీదారులు రావడం విశేషం. ఈ కార్యక్రమానికి డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్ స్లీవ జోజి, మున్సిపల్ కమిషనర్ భవానిప్రసాద్, ఎంపీడీవో గోపాలకృష్ణ సహకరించారు.

.స్వర్ణకవచాలంకరణలో దర్శనమిస్తున్న వేదాం దక్షిణకాళికాదేవి అమ్మవారు

ఆలయాల్లో నవరాత్రుల శోభ

దివ్యాలంకారాల్లో అమ్మవార్ల దర్శనం

శ్రీకాళహస్తి సెప్టంబర్ 26 ప్రభాతవార్త: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టంలో ఉన్న అమ్మవారి ఆలయాల్లో సందడి చోటుచేసుకుంది. నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కావటంతో ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం ఎదురుగా,అలాగే అనుబంధ ఆలయాల్లో దసరా సంబరాలు మిన్ను ముట్టుతున్నాయి. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో దసరా శోభాయమానంగా ఏర్పాటు చేశారు. ఉదయం బజారువీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణంలో ఊరేగింపు జరిపారు. అమ్మవారికి సారెను అందించారు.ముఖ్యంగా పట్టణంలోనూ పరిసరాల్లోని ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు మున్నుముట్టాయి.శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాగా ఆలయానికి అనుంబంధంగా ఉన్న కనకాచలంపై వెలసి దుర్గాదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వేకువ జామునుంచే ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కనకాచలాన్ని కన్నులు మిరుమిట్టు గొల్పునట్లు విద్యుత్ దీపాల అలంకారం చేపట్టారు. ఉదయం ఆలయం నుంచి కలశాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయాధికారులు తీసుకొని కొండపైకి వెళ్ళారు.ఉభయదారులు వెంటరాగా అమ్మవారికి అభిషేకాలు జరిపారు.ఇక్కడ ఈ సారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు చర్యలుతీసుకున్నారు. కలశాలతో పాటు మొట్టమొదటి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉభయదారులు పాల్గొన్నారు. ఆకట్టుకుంటున్న ఆలంకారాలు: ప్రతి ఏడాది అంగరంగవైభంగా నిర్వహించే ఉత్సవాల్లో ఒక్కొక్కరోజు ఒక్కొ అలంకారంలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తుంటారు. ఇందులో భాగంగా దసరా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు భాగంగా భాస్కరపేటలోని రాజరాజేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.కాగా పట్టణంలోని బజారువీధిలోని శ్రీ కన్యకారపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చైర్మెన్ అనంద్‌రాజ్‌గుప్తా సారధ్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. అలాగేఆలయం వద్ద జెండా ప్రతిష్ట జరిపారు.ఈ కార్యక్రమాలకు శ్రీకాళహస్తి ఆర్యవైశ్యసంఘానికి చెందిన సేవకులు స్వరూప్, భార్గవ మూర్తి,రమేష్,లోకేశ్వరరావు,మధు,బాలాజి,నాగరాజు,రాజేష్ పాల్గొన్నారు. దేవస్థానం సారధ్యంలో నవదుర్గా అలంకారాలకు శ్రీకారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆలయంలోని అమ్మవారి ఆలయం ఎదుట బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద విశేష అలంకారంతో దసరా సంబరాల్ని ప్రారంభించారు. దసరా సంబరాలు ప్రారంభం సోమవారం రావటంతో స్థానిక భక్తులతో పాటు బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఇక అమ్మవారి ఆలయం ఎదురుగా ఊయల మండపంలో బొమ్మల కొలువుకు సిద్ధం చేశారు. నవదుర్గా అలంకారం: ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ఆలయాధికారులు మహిళా భక్తుల మనోభావాలనుగుణంగా పట్టణ నడిబొడ్డులోని క్రిష్ణారెడ్డి మండపంలో నవదుర్గా అలంకారాలను చేపట్టారు. సోమవారం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వున్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఉదయం నుండి ఆలయంలో పూజలు, అభిషేకాలు, భక్తుల సందడి చోటు చేసుకుంది. తేరువీధి నుండి పిట్టలవారివీధి గుండా అలాగే ముత్యాలమ్మగుడివీధి నుండి భక్తులు విశేష సంఖ్యలో కనకాచలంపై వెలసిన అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉదయం కలశస్థాపనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొన్నారు.ఆయన సంప్రదాయ బద్దంగా మెట్లమీద నుంచి కాలినడకన రావటంతో భక్తుల్లో విశేష స్పందన వచ్చింది. ఆలయానికి అనుబంధమైన ముత్యాలమ్మ, ఏడు గంగమ్మలు నిలుచు స్థలంలోని ఆలయాల్లో వెలసిన అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాలను నిర్వహించారు.ఆలయాల్లో దసరా సందడి చోటు చేసుకుంది. విద్యుత్ దీపాల వెలుగులు: దసరా సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు దుర్గమ్మ తిప్పపైకి పిట్టల వారి సందు,ముత్యాలమ్మ ఆలయం వైపు నుంచి విద్యుత్ దీపాల అలంకారాల్ని ఏర్పాటు చేశారు. కొండపై వెలసిన విద్యుత్ దీపకాంతులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

జనవిజ్ఞాన వేదిక నాయకుడు ఈశ్వరయ్య ఆత్మహత్య

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో ప్రజా నాట్య మండలి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎన్.ఈశ్వరయ్య(55) మంగళవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం శివారులో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఇందుకు కారణం అయిఉండవచ్చు అని అభిప్రాయం వ్యక్తమవుతోంది. విశ్రాంతి ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎస్.ఈశ్వరయ్య అకాల మరణం అనంతపురం జిల్లాకే కాకుండా, అభ్యుదయ వాదులకు, ప్రజాతంత్ర వాదులకు, వామపక్ష అభిమానులకు, ప్రజా నాట్య మండలికి తీరని లోటు అని పలువురు అభిప్రాయ పడ్డారు. కామ్రేడ్ ఈశ్వరయ్య ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తూనే, అనేక ప్రజాతంత్ర, సాంస్కృతిక రంగంలో, శాస్త్రీయ ఆలోచనలతో అనేక ఉద్యమాలకు బాసటగా నిలవడమే కాకుండా ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లాలో ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా అనేక సాంస్కృతిక ఉద్యమాలను నడిపారు. అనేక మందిని యువ కార్యకర్తలుగా తీర్చి దిద్దారు. అనంత అక్షర విజయం సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో పాటల రచయితగా, కళాకారులకు శిక్షణలో దర్శకుడిగా, ఉద్యమాలలో పాల్గొంటూ అనేక మందిని కళాకారులను తయారు చేశారు. ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలో నిర్వహించిన బళ్లారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాల జయప్రదానికి తీవ్ర కృషి చేశారు. అలాగే లలిత కళాపరిషత్తులో అనేక మంది కళాకారులతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ కళాపోషణకు, కళాకారుల రక్షణ కోసం పాటు పడ్డారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవి విరమణ తర్వాత విలేకరిగా మాసపత్రికను నడుపుతూ, ప్రజా కలలను పోషించడానికి ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షునిగా విశేష కృషి చేశారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా వామపక్ష ఉద్యమానికి తోడ్పాటు అందించారు. కామ్రేడ్ ఎన్.ఈశ్వరయ్య మరణం ప్రజా నాట్య మండలికి తీరని లోటు అని అభిప్రాయ పడ్డారు. అనంత బాలోత్సవాలు నిర్వహణలో అనేక మంది పిల్లలను ఉత్సాహ పరుస్తూ ఉండేవారు. కామ్రేడ్ ఎన్. ఈశ్వరయ్య ఆశయాలను కొనసాగించడమే ప్రజా నాట్య మండలి ఈశ్వరయ్యకి ఘన మైన నివాళి.

వైఎస్సార్సీ బొంకుడు ప్రకటనలు మాని నీటి సమస్యను పరిష్కరించాలి : టిడిపి అధినేత చంద్రబాబు

మంగళగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్‌కు కనీసం నీటి సరఫరా చేయలేని ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? అతి తక్కువ ధరలో పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే ఆస్పత్రికి నీళ్ళివ్వలేనందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించాడు. అనలు వైసీపీ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్ళ కాలంలో ఎయిమ్స్ కోసం ఏం చేసిందో చెప్పగలదా? అని ప్రశ్నించారు. నాడు తెలుగుదేశం హయాంలో ఎయిమ్స్‌కు భూములిచ్చి,వసతులు కల్పించి వైద్యసేవలకు ఈ ప్రతిష్టాత్మక సంస్థను సిద్ధం చేశామని గుర్తు చేశారు.అటువంటి సంస్థ పెరిగిన తమ అవసరాల కోసం అదనంగా నీటి వనరులను సమకూర్చాలని లేఖలు రాసినా పరిష్కరించకపోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజిలో అన్నీ తామే తెచ్చామని అసెంబ్లీలో సైతం అసత్యాలు చెప్పుకున్న ముఖ్యమంత్రి తానుంటున్న మున్సిపాలిటీ నుంచి ఆస్పత్రికి నీళ్ళేందుకు ఇవ్వలేకపోతున్నారు? గట్టిగా నిలదీశారు.స్వయంగా కేంద్ర మంత్రులు సైతం నీటి వసతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా స్పందించన ఈ ముఖ్యమంత్రి వైద్యరంగంలో సమూల మార్పులు తన వల్లే అని బొంకుతున్నాడని ఎద్దేవచేశారు.మీ చేతగాని తనం లక్షల మంది ప్రజలకు శాపంగా మారకూడదని అన్నారు.ప్రభుత్వం వేంటనే ఎయిమ్స్‌కు అవసరమైనన అన్ని అదనవు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్టీరామారావు కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసే కుట్రలో భాగమే యూనివర్సిటీ పేరు మార్పు

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు

మంగళగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : ఎన్టీ రామారావు కీర్తి ప్రతిష్టలను దెబ్బతీసే కుట్రలో భాగమే డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మార్పు అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం,ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జగన్‌రెడ్డి ప్రభుత్వం డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మార్పులో తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు.ఆ అంశం కోసం అసెంబ్లీలో చెప్పినవన్నీ అబద్దాలే అన్నారు.ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై రాష్ట్రంలోని ప్రజలే కాకుండా యావత్ ప్రజానీకం చర్చించుకొని విపరీతంగా బాధపడే దుస్థితిని తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తంచేశారు.జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నాయకులు,లక్ష్మీపార్వతి లాంటి వాళ్ళు ఇటువంటి దుశ్చర్యకు శునకానందం పొందుతున్నారని విమర్శించారు.లక్ష్మీపార్వతి పెట్టిన విలేకరుల సమావేశం అందుకు నిదర్శనమని,నిసిగ్గుగా అసెంబ్లీని వేదికగా చేసుకొని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అనేక అబద్దాలాడారని ఆవేదన వ్యక్తంచేశారు.చంద్రబాబు నాయుడు హయాంలో ఎయిమ్స్‌కు గాను మంగళగిరిలో 197ఎకరాల భూమిని కేటాయించి,అవసరమైన మౌలిక వసతులు కల్పించి పూర్తి సహకారాన్ని అందించింది.పూర్తవడానికి ప్రభుత్వం నాడు ఎంతగానో కృషిచేసిందని చెప్పారు.ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కనీసం నీటి సదుపాయం కల్పించకుండా వాళ్ళని ఇబ్బంది పెడుతుందని విమర్శించారు.ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటిని ఒకే గొడుగు కొందకు తెచ్చే ఉద్దేశంతో హెల్త్ యూనివర్సిటీలను 1986లో స్థాపించారని తెలిపారు.అభివృద్ధి వికేంద్రీకరణకు మెడికల్ యూనివర్సిటీని నాందిగా చూపించిన వ్యక్తి ఎన్టీఆర్.నేడు హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా ఉన్న నిమ్స్‌కి అమెరికా నుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావును రప్పించి డైరెక్టర్‌గా నియమించారని గుర్తుచేశారు.ఎన్టీఆర్ పేరు మార్చడానికి అసెంబ్లీలో సాక్షి స్టూడియోలో మార్ఫింగ్ చేసి తయారు చేయించిన ఫేక్ వీడియోను చూపించారని ఆరోపించారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

ఆ తర్వాతనే ప్రాజెక్టు పనులు కొనసాగించాలి

కూనవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు కొనసాగించాలని, నిర్వాసితుల కోసం సీఎం జగన్ ప్రభుత్వం కేంద్రంలో మోడీ పక్కన ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమైతే అందుకు నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ ముందుంటుందని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పోలవరం ముంపు మండాలైన కూనవరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నిర్వాసితుల పోరుబాట సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర విభజన అనంతరం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి త్వరగా పూర్తి చేస్తామని గుత్తేదార్లకు ఇచ్చారని, ఆ తర్వాత వచ్చిన సీఎం జగన్ ప్రభుత్వం తారుమారు చేస్తానని అన్నారు. ప్రాజెక్టు పనులు జరుగుతున్న నిర్వాసితుల గురించి ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడానికి నిధులు ఇస్తాం కాని నిర్వాసితులకు నిధులు ఇవ్వమంటుందని అన్నారు. ఈ కేంద్ర

సిపిఎం పొలిట్‌బ్యూరో బివి రాఘవులు

ప్రభుత్వం గుత్తేదార్ల జేబులు నింపటానికి నిధులు ఇస్తారు గాని, నిర్వాసితులను ఆదుకోవడంలో నిధులు ఇవ్వమంటున్నారని ఆయన కేం ద్రప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మోడీ సర్కార్ ఈ ఏడాది ఆదాయానికి 70వేల కోట్లు రూపాయలు బ్యాంకు రుణాలు రద్దు చేశారని అంటూ ఆ సొమ్ముతో ఇటువంటివి మూడు ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చునని విమర్శించారు. ఈ మూడేళ్ళలో ఆదాయ అంచనాలు 14లక్షల కోట్లు రూపాయలు బ్యాంకు రుణాలు రద్దు చేశారని విమిర్శంచారు. నిర్వాసితులు తమ హక్కులు కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలవరం బ్యాంక్ వాటర్‌తో తెలంగాణాలోని అనేక గ్రామాలకు వరదనీరు చేరిందన్నారు. 6వేల ఎకరాల మిర్చి తోటలు ధ్వంసమయ్యాయని తెలిపారు. ఈ సభలో మాజీ పార్లమెంట్ సభ్యుడు మీడియం బాబూరావు, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, వి.శ్రీనివాసరావు,తొర్లపాటి నాగేశ్వరరావు, వాణిశ్రీ, రాంబాబు, జిల్లా కార్యదర్శి పాయం సీతా రామయ్య, పూనెం సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చినబాబు, మాజీ ఎంపిపి కొమరం పెంటయ్య, మేకల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు నాలుగు మండలాల నుండి 5వేల మంది నిర్వాసితులు హాజరైనట్లు అంచనా.

వేదాలు పుస్తకంలో కాదు మస్తిష్కంలో ఉండాలి

వేదాన్ని పంచుకుని దైవ గుణాన్ని పెంచుకోవాలి

చిన్న జీయర్ స్వామి

తిరుపతిరూరల్, సెప్టెంబర్26 ప్రభాతవార్త: తిరుపతి సమీపంలో తుమ్మలగుంట గ్రామంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన వేద పాఠశాలను వేద గురువు శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి సోమవారం సందర్శించారు. వేద విద్యార్థులతో మమేకమై వేదాల సారాంశం గురించి వివరించారు. కంప్యూటర్ కంటే స్పీడ్‌గా స్పందించే మానవుని మేధస్సును మనుషులు తక్కువ వినియోగిస్తున్నారని, పూర్తి స్థాయిలో మేధస్సును వినియోగిస్తే అద్భుతాలు సృష్టించవచ్చుచని తెలిపారు. వేదాలలో 1131 శాఖలు ఉండేవని, కాలక్రమీణ 1120 శాఖలు మరుగుపడి, 11 శాఖలు మాత్రమే వినియోగంలో ఉన్నాయన్నారు. మనిషికి భాష, వేషం ప్రధానమైన అంశాలని, ఎవరి నియామాలు సక్రమంగా అను సరించాలన్నారు.

28న అనంతకు మెగాస్టార్ చిరంజీవి

- గాడ్ ఫాదర్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు భారీ ఏర్పాట్లు

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో: ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఈ నెల 28వ తేదిన అనంతపురం రానున్నారు. చిరంజీవి అనంతపురంకి వస్తున్న నేపథ్యంలో చిరంజీవి అభిమానుల్లో రెండు రోజుల ముందే సందడి నెలకొంది. గాడ్‌ఫాదర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా మెగా స్టార్ చిరంజీవి, ఇతర సినీ నటులు, చిత్ర నిర్మాత, దర్శకులు అనంతపురం రానున్నారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాల వెనుకభాగంలోని క్రీడా మైదానంలో గాడ్ ఫాదర్ ప్రీ ఈ వెంటన్ సందర్భంగా సభ ఏర్పాటు చేస్తున్నారు. సభా వేదిక ఏర్పాట్లు సోమవారం ఉదయం నుంచే ప్రారంభమయ్యాయి. ఆర్ట్స్ కాలేజీలోనే కాకుండా అనంతపురం నగరంలో చిరంజీవి అభిమానుల్లో సందడి నెలకొంది. ఆర్ట్స్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ ఇతర ఏర్పాట్లను ప్లడ్‌లైట్ల మధ్య రేయింబవళ్లూ శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను జనసేన నేత భవాని శంకర్, చిరంజీవి అభిమానుల సంఘం నేత చంద్రమౌలి తదితరులు పర్యవేక్షిస్తున్నారు. డిఎస్పీ శ్రీనివాసులు, ఇతర సీఐలు, ఎస్ఐల బృందం కూడా సోమవారం సాయంత్రం ఆర్ట్స్ కాలేజీ మైదానానికి వచ్చి నిర్వహకులతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం ఉదయం గాడ్‌ఫాదర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ దృష్టిలో ఉంచుకుని అనంతపురం నగరంలో ఆటోలో ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించారు. ఆటోలకు చిరంజీవి బొమ్మవున్న జెండాలు కట్టుకుని చిరంజీవి బొమ్మఉన్న బనీళ్లు ధరించి నగరంలో ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం రోజు చిరంజీవి తరహాలో పంచ కట్టి చిరంజీవి అభిమానులు నగరంలో ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవి అభిమానుల్లో సందడి నెలకొంది. చిరంజీవి నటించిన ఆచార్య సినిమా సరిగా ఆడక పోవడంతో గాడ్‌ఫాదర్ సినిమాపై అభిమానులు ఎకు్కవ ఆశ పెట్టుకున్నారు. ఇదే సమయంలో సినీ నటులు చిరంజీవి గాడ్‌ఫాదర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా ఏం మాట్లాడుతాడో అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయం తనను వీడనంటోందని ఇటీవల కామెంట్ చేసిన నేపథ్యంలో అనంతపురం సభలో చిరంజీవి ఏం మాట్లాడుతాడో.. రాజకీయాల గురించి ఏమైనా స్పందిస్తాడా అన్నది చర్చనీయాంశంగా మారింది.

అక్క చెల్లెమ్మలకు అండగా ఉంటాం

- 25 యేళ్లు అధికారంలో ఉన్న పరిటాల కుటుంబం చేసిందేమీ లేదు - పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చా, రామగిరి బంగారు గనులు తెరిపిస్తున్నాం - వైఎస్ఆర్ చేయూత ప్రాంంభంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: గత ప్రభుత్వంలో కుటుంబ పెద్దగా ఉండాల్సిన చంద్రబాబు బాధ్యత లేకుండా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి దేశ దిమ్మరిలా వెళ్లిపోతే.. పెద్ద కొడుకులా వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఓవైపు చంద్రబాబు చేసిన అప్పులను చెల్లిస్తూ, మరోవైపు పథకాల ద్వారా పేదలకు ఖాతాల్లో డబ్బులు జమా చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం చెన్నేకొత్తపల్లిలో మూడో విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 2,422 మంది అక్క చెల్లెమ్మలకు సంబంధంచిన 4 కోట్ల 54 లక్షల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఓట్లతో 2014లో గద్దెనెక్కిన చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణాల మాఫీ కాదుకదా కనీసం వడ్డీకూడా మాఫీ చేయకుండా వంచించారు. 23వేల కోట్ల అప్పులు మహిళల నెత్తిన పెడితే.. మీరు గెలిపించుకున్న జగనన్న వచ్చిన తర్వాత అక్క చెల్లెమ్మలకు అప్పులు భారం కాకూడదనే ఉ

రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నెగ్గేదిలేదు జగనన్న తగ్గేదిలేదు: మంత్రి రోజా

యర్రగొండపాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం రూ.2 కోట్లతో నిర్మించిన డాక్టర్ వై.ఎస్ఆర్.క్రీడావికాస కేంద్రాన్ని ప్రారంభోత్స కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,క్రీడల శాఖ మంత్రి ఆర్కేరోజా,పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపురేష్ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సురేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి రోజా హాజరై ఆమె మాట్లాడుతూ రాబోయో ఎన్నికల్లో చంద్రబాబు నెగ్గేదిలేదు-జగనన్న తగ్గేదిలేదు 30ఏళ్లల్లో చంద్రబాబునాయుడు చేయలేనిది 3సంవత్సరాల్లో చేసి చూపించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డి కే సాధ్యం అన్నారు.పచ్చఛానళ్లు,పచ్చపత్రికలు చంద్రబాబుకు లోకేష్‌కు అండగా ఉంటు జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపిచాలని,చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని పగటి కలలు కంటున్నారు, ఆకలకలు పులిసా ట్ప్ పెట్టాలి అంటే చంద్రబాబునాయుడుకు అక్కాచెల్లెళ్లు కొట్టే దెబ్బ వారికి అబ్బా అనిపించేలాగా ఉండాలని ఆమె అన్నారు.గత ఎన్నికల్లో పోతే పోనీ అని 23సీట్లు ఇచ్చారు.ఈ సారి కుప్పంలో కూడా గెలిచే పరిస్థితిలేదని అమె అన్నారు.వైఎస్ఆర్ చేయుత సందర్భంగా జగనన్న మొదటి సారిగా కుప్పంలో అడుగు పెడితే అదిపోయిందని ఆమె అన్నారు. ఆ ప్రాంతం అంతా చూస్తే అది చంద్రబాబు ఎమ్మెల్యేగా ఉన్న కుప్పమా?లేక జగనన్న ఎమ్మెల్యేగా ఉన్న పులివెందులా అని ఆనుమానం వచ్చిందని మొత్తం వైఎస్సార్ సీపీ జెండాకలర్‌తో నిండి పోయిందిని ఇప్పుడైతే ఓన్లీ కలర్ మారిందని రాబోయో ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో ఎగిరే జెండా అది వైఎసార్ సీపీదే ఉంటుందని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి విధంగా జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన చేశారు కాబట్టే మేము కాలర్ ఎగురవేసుకొని వెళ్తున్నామని అమో అన్నారు.అందుకే చంద్రబాబు నాయుడుకు తాను ఒకటి చెప్తున్నానని రాబోయో ఎన్నికల్లో నీవు నెగ్గేదిలేదు జగనన్న తగ్గేదిలేదని ఆయనకు మహిళా శక్తి అండగా ఉందని అమె అన్నారు.జగనన్న మళ్లి సీఎం కావాలని ఈ రాష్ట్రం దేశంలోనే బెస్ట్ స్టేట్‌గా ముందుకు వెళ్లాలని తాను కోరుకుంటున్నానని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడావికాస కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా

ఇంద్రకీలాద్రిపై గవర్నర్ దంపతులతో దేవదాయ మంత్రి, ఆలయ ఇఒ, జిల్లా కలెక్టర్

దుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

విజయవాడ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : ఆశ్వీయూజ శుద్ధ పాడ్యమి రోజున స్వర్ణ కవచాలం కృత దుర్గాదేవిగా దర్శనమిచ్చిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మను రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ దంపతులు సోమవారం ఉదయం 9 గంటలకు దర్శించుకున్నారు. దర్శనా నంతరం గవర్నర్ దంపతులు మీడియాతో మాట్లాడుతూ దుర్గే దుర్గతి నాశని.. అమ్మవారిని దర్శన మాత్రమున దారిద్ర్యములు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయన్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన గవర్నర్ దంపతులను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ'లు మంగళ వాయిద్యాల నడుమ, వేద మంత్రోచ్చారణతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమంలో వీరితో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కన్నతల్లిపై హింసకు పాల్పడిన కరినాత్ముడి అరెస్ట్

నిందితునిపై కేసు నమోదు

కాకినాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో): కన్నతల్లిని కర్కసంగా చిత్ర హింసలకు పాల్పడిన కుమారుని ఉదంతంపై పోలీసులు స్పందించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితుడు వెంకన్నను పోలీసులు అరెస్ట్ చేసి హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామానికి చెందిన తల్లిబోయిన వెంకన్న అనే యువకుడు మద్యం మత్తులో మాతృత్వ బంధాన్ని మరచి కన్నతల్లని చిత్ర హింసలకు గురిచేస్తూ కింద పడవేసి కాలితో తొక్కుతూ మానవత్వం లేని మృగంలా ప్రవర్తిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు దృష్టికి వెళ్లడంతో అయన స్పందించి నిందితునిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గాయపడిన తల్లికి సత్వర వైద్యసేవలందించాలని అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్‌కు సూచనలు జారీ చేయడంతో అయనతోపాటు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్, కాకినాడ డీఎస్పీ భీమారావు నేతృత్వంలో కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాస్, గొల్లపాలెం ఎస్సై వాసు సంఘటన స్థలానికి యుద్ధప్రాతిపదికన వచ్చి వివరాలు సేకరించారు.

ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత కుటుంబ సభ్యులకు లేదు

వెన్నుపోటుదారుడు చంద్రబాబు: కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(నెల్లూరు), సెప్టెంబరు 26 ప్రభాతవార్త : మహనీయుడు భగవంతునితో సమానమైన నందమూరి తారక రామారావుపై చెప్పులు వేసి రాళ్లు రువ్వినా నోళ్లు మెదపని కుటుంబ సభ్యులు ఈ రోజు ఆయన గురించి మాట్లాడే అర్హత వారికి లేదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ప్రతి ఒక్కరికీ గౌరవమేనని పార్టీ ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లోనే అధికారం కైవసం చేసుకున్న ఆయనను వెన్నుపోటుదారుడు చంద్రబాబు నాయుడు వైశ్రాయ్ హోటల్ దగ్గర ఆయన చెంచాలతో చెప్పులు విసిరి రాళ్లు వేస్తున్నా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చోద్యంలా చూస్తున్నారే తప్ప ఒక్కరు కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని అల్లుడు చంద్రబాబు చేతుల్లో పెట్టినా వారు ప్రస్తుతం ఆ మహనీయుని గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు. చంద్రబాబు నాయుడుకు 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించినా ఏ నాడు కూడా ఎన్టీఆర్ పేరు ఒక్క జిల్లాకు కూడా పెట్టాలన్న ఆలోచన లేదా అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో తాము అధికారంలోకి వస్తే ఆ మహనీయుని పేరు ఒక జిల్లాకు పెడతానని పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడుకు దివంగత నేత ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇప్పించాలని ఆలోచన ఆయనకు రాలేదా అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికలు వస్తేనే ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ఆయన ఫొటో అప్పుడు గుర్తుకు వస్తుందన్నారు. ప్రస్తుతం హెల్త్ యూనివర్శిటీకి వైఎస్సార్ పేరు పెడితే అదేదో గొప్ప నేరమైనట్లు కుటుంబ సభ్యులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్టీఆర్ అంటేనే భగవంతునితో సమానమని అటువంటి వ్యక్తిని మానసికంగా శారీరకంగా హత్య చేసిన కుటుంబ సభ్యులకు గానీ అల్లుడు చంద్రబాబుకు గానీ ప్రసస్తుతం ఆ మహనీయుని గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బాలకృష్ణ గతంలో జరిగిన సంఘటనలను ఒక్కసారి బేరూజీ వేసకుంటే మంచిదని సూచించారు. ఆఖరి దశలో ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యులు ఎవరూ కనీసం అన్నం కూడా పెట్టని పరిస్థితి అన్నారు. తాను మాత్రం ఎన్టీఆర్ పక్కనే ఉండి ఆయన సూచనలతో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా మంత్రి కూడా అయ్యానన్నారు. భారతదేశంలో ప్రజా అభిమానం గల నాయకులు ముగ్గురే నని వారిలో ఎన్టీఆర్ , రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డినే అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ పుస్తకాలపై కూడా ఎన్టీఆర్ బొమ్మ లేకుండా చంద్రబాబు చర్యలు తీసుకుంటే అప్పట్లో రమేష్‌రెడ్డి , శ్రీపతి రాజేశ్వరరావులు గొడవ చేసి గందరగోళం సృష్టిస్తే ఆయన బొమ్మను పెట్టారన్నారు. అటువంటి నీచుడు , వెన్నుపోటుదారుడైన చంద్రబాబు ఇప్పటికైనా తమ ప్రభుత్వం పైనా ముఖ్యమంత్రిపైనా అవాక్కులు, చవాకులు మాని బుద్ధిగా హైదరాబాద్‌లో కూర్చొని మనవడితో ఆడుకోవాలని హితవు చెప్పారు. హెల్త్ యూనివర్శిటీకి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడం సబబేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఈ విషయంలో ఫుల్‌స్టాప్ పెట్టడం మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, తదితరులు ఉన్నారు.

కల్యాణమస్తు కీలకం

>>మనం అస్సలు ప్రోత్సహించ కూడదన్నారు.ప్రభుత్వ నిర్దేశిత వయస్సును అనుసరించే వివాహాలను నిర్వమించాలన్నారు.కల్యాణమస్తులో లబ్దిదారైన వధువు,ఆమెను వివాహం చేసుకునే వరుడు తప్పని సరిగా టెన్త్ ఉత్తీర్ణత సాధించాలన్న నిబంధన పెట్టామన్నారు.అన్ని అంగన్‌వాడీలకు.స్కూళ్లలో మధ్యాహ్న భోజనానిక సార్టెక్స్ చేసిన బియ్యాన్నే పంపిణీ చేయాలన్నారు.ఎస్‌డీజీ లక్ష్యాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ఈ లక్ష్యాలను చేరకునే కార్యక్రమాల అమలుపై పటిష్టంగా పర్యవేక్షణ చేయాలన్నారు.అంగన్ వాడీల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంట ఫిర్యాద చేయడానికి ప్రత్యేక నంబర్‌తో ఉన్న పోస్టర్‌ను ప్రతి అంగన్‌వాడిలో ఉంచాలని అధికారులకు ఈ సమావేశంలో సిఎం జగన్ ఆదేశించారు. పోస్టర్లు కచ్చితంగా ఉంచే బాధ్యతలను అంగన్‌వాడీలకు అప్పగించాలన్నారు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పోస్టులు పూర్తి పారదర్శకంగా జరిగాయన్నారు.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా పరీక్షల ప్రక్రియ నిర్వహించామని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఇంటర్వూలు ముగిసాక మార్కుల జాబితాను వెల్లడిస్తామన్నారు.పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అవసరమనుకుంటే,తమ జవాబు పత్రాలను పరిశీలించుకునే అవకాశం కల్పించామన్నారు.దివ్యాంగులకు నిర్దేశించిన భవిత సెంటరులపై ప్రత్యేక శ్రద్దను తీసుకుంటామన్నారు.ప్రతి నియోజకవర్గానికి ఒక భవిత సెంటరును అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.దివ్యాంగులకు అవసరమైన సేవలను గ్రామ/వార్డు సచివాలయాల్లోనే అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.జూవైనల్ సెంటర్లుపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు.స్వయంగా జిల్లా కలెక్టర్లు వీటి పర్యవేక్షణ బాధ్యతను స్వీకరించాలన్నారు. ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కన్పిస్తోందన్నారు. సాధికారతకు మహిళలు ప్రతినిధులుగా నిలుస్తున్నారన్నారు. మహిళలకు 51శాతం పదవులు కల్పించాలనే దిశలో మన ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.ఇది జాతీయ స్థాయిలోనే చారిత్రత్మక అంశమన్నారు.దేశ చరిత్రలోనే ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులతో సభ జరిగి ఉండదని తెలిపారు.రాష్ట్రంలో 13 ఉమ్మడిజిల్లా పరిషత్ చైర్మన్లు ఉంటే 7గురు మహిళలేనన్నారు.మున్సిపల్ చైర్మన్లుగా 64శాతం మహిళలే ఉన్నారని తెలిపారు.నామినేటేడ్ పోస్టులు,కాంట్రాక్టు పోస్టుల్లో 50శాతానికిపైగా మహిళలకు ఇచ్చామన్నారు.అన్ని పేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.దేశంలోనే అగ్రవర్ణ పేదల కోసం ఇబిసి నేస్తం ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. కాపునేస్తం ద్వారా మహిళలకు రూ.982కోట్లు ఇచ్చామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీసు నియామకం విప్లవాత్మక చర్య అన్నారు.,హోంమంత్రి పదవి మహిళకే ఇచ్చామన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి మహిళకు ఇచ్చామన్నారు.31లక్షల ఇళ్ళ పట్టాలను మహిళలకు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు.విద్యా దీవెన,విద్యా వసతి దీవెన కల్పించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు.విద్యా దీవెన ద్వారా రూ.6,260కోట్లు నేరుగా అందించామన్నారు.ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదన్నారు,సంపూర్ణపోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు జరుగుతుందన్నారు.ఈ పథకం ద్వారా రూ.రెండు వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.1.13 కోట్ల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.అన్ని జిల్లాలో దిశ పోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేసామన్నారు.దాదాపు మూడేళ్ళ అధికారాన్ని మహిళ కోసం వినియోగించామన్నారు.అమ్మఒడి పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.13వేల కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2,354కోట్లు అందించామన్నారు.వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ.మైనార్టీ మహిళలకు ఇప్పటి వరకు రూ.9,180కోట్లు అందించామన్నారు.సచివాలచంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీ లేదన్నారు.తొలుత సచివాలయం నుంచే ఈ కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.ప్రతి ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా కమిటీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మహిళా ఉద్యోగులకు 15 నుంచి 20 వరకు క్యాజులీవులు పెంచామన్నారు.మహిళలకు ఆర్థికంగా అండగా ఉండేందుకు అడుగులు వేస్తున్నామన్నారు.అక్క చెల్లమ్మల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టామన్నారు.చదువురాని వాళ్లు ఉండకూడదనే అమ్మఒడి పథకం, తెచ్చామన్నారు. ఆడపిల్లలు ఆంగ్లమాధ్యమంలో చదవాలని పథకాలు చేపట్టామన్నారు.44.5లక్షల ఖాతాల్లో 85లక్షల మంది పిల్లలకు అమ్మఒడి అందించామన్నారు. రెండేళ్ళలో రూ.13,022కోట్లు ఇచ్చామన్నారు. అమ్మఒడి పథకం కింద అయిదేళ్ళ కాలంలో రూ.32,500కోట్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లకు సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 900ల దిశ పెట్రోలింగ్ స్కూటీలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్క్‌లను ఏర్పాటు చేసామన్నారు.

శరన్నవరాత్రులకు బందోబస్తు : సిపి క్రాంతిరాణా

విజయవాడ క్రైం,సెప్టెంబరు 26,ప్రభాతవార్త: శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దసరా మహోత్సవాలలో మొదటి రోజును పురస్కరించుకొని సోమవారం నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా క్యూలైన్లు,మహామండపం,అంతరాలయం,ప్రసాదం కౌంటర్లు,టెంపుల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో నేటి నుండి వచ్చే నెల 5 వరకు జరుగనున్న దసరా శరన్నవరాత్రులలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసామన్నారు. రెవిన్యూ, మున్సిపల్, దేవాదాయ,నీటి పారుదల శాఖ,దేవస్థాన అధికారులు,ఉత్సవ కమిటీ సభ్యుల పరస్పర సమన్వయం,సహకారంతో భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అమ్మవారి ఆలయం వద్ద,కొండ దిగువన క్యూలైన్లలో ప్రసాదం కౌంటర్లు,అర్జున వీధి,జల్లు స్నానాల వద్ద,కేశఖండన శాల,రైల్వే స్టేషన్,పండిట్ నెహ్రూ బస్టాండ్,ఇతర ముఖ్య ప్రదేశాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామన్నారు. కెనాల్ రోడ్డు లోని వినాయకుని గుడి వద్ద నుండి క్యూలైన్లు ప్రారంభమై ఘాట్ రోడ్ మీదుగా అమ్మవారి గుడికి చేరి,దర్శనానంతరం తిరిగి అర్జున వీధి మీదుగా కెనాల్ రోడ్డుకు చేరుకుంటారన్నారు. మార్గ మధ్యంలో రథం సెంటర్ వద్ద క్లాక్ రూం,చెప్పుల స్టాండ్ ఏర్పాటు చేసామన్నారు. భక్తులు వారి బ్యాగ్గులు,చెప్పులను,సెల్‌ఫోన్‌లను క్లాక్‌రూం వద్ద వశపర్చి తగు రశీదును పొందాలన్నారు. కుమ్మరిపాలెం నుండి వచ్చే భక్తులకు హెడ్ వాటర్ వర్క్స్ పక్కనుండి దుర్గా ఘాట్ వరకు క్యూలైన్లను ఏర్పాటు చేసి అసౌకర్యం కల్గకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దివ్యదర్శనార్థం సుమారు 5వేల మందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసామన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు: భక్తుల సౌకర్యార్థం మోడల్ గెస్ట్ హౌస్,కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్న పోలీస్ కంట్రోల్ రూం వద్ద ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా 24 గంటలపాటు బందోబస్తును ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకున్నామన్నారు. సిసి,డ్రోన్ కెమేరాల నిఘా నీడలో ఉత్సవాల పర్యవేక్షణ భక్తుల రద్దీని, అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించేందుకు,చోరీల నివారణకు కొండపై నుండి దిగతువ ప్రాంతం వరకు ముఖ్యమైన ప్రదేశాల్లో మొత్తం 250 సిసి కెమేరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్,మోడల్ గెస్ట్ హౌస్‌లకు అనుసంధానం చేసామన్నారు.భక్తులు,యాత్రికుల భద్రత కోసం నిర్దేశించిన ద్రేశాల్లో ఇంటర్సెప్టర్,ఫాల్కన్ వాహనాల ద్వారా ఆయా ప్రదేశాల్లో భక్తుల రద్దీని పర్యవేక్షించడం,నేరస్థులు,అల్లరిమూకలపై నిఘాను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రసాదం కౌంటర్లు,అన్నదాన ప్రదేశాలు నిర్వహించే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైనపుడు అంబులెన్స్,అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్కింగ్:

పద్మావతిఘాట్ పార్కింగ్,రాజీవ్ గాంధీ పార్క్ పక్క రోడ్డు,ఇరిగేషన్ పార్కింగ్,కెఆర్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్,గద్దబొమ్మ పార్కింగ్,గాంధీజీ మున్సిపల్ హైస్కూలు పార్కింగ్,టిటిడి పార్కింగ్,కుమ్మరిపాలెం, లోటస్ అపార్ట్‌మెంట్ పార్కింగ్,పున్నమి ఘాట్ పార్కింగ్,భవానీ ఘాట్ పార్కింగ్,సుబ్బారాయుడు ఖాళీ స్థలం,సితార సెంటర్,పాత

సోమా కంపెనీ వారి స్థలాలలో ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు.

యాత్రికులకు ఏదైనా సమస్యలుంటే 100 నెంబరుకు డయల్ చేయాలని పేర్కొన్నారు. ఆయనతో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

దుర్గ గుడిలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న సిపి క్రాంతి రాణా టాటా

మూడు రాజధానుల ఉద్యమం ఇక ఉధృతం శ్రీకాకుళం టు అమరావతి పాదయాత్ర

ఎంపి విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం: మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతుగా రాష్ట్రమంతా ఏకతాటిపై నిలవాల్సిన సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేరొ్కన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. శ్రీకాకుళం నుంచి అమరావతి వరకూ పాదయాత్ర చేపట్టి కేవలం 29 గ్రామల అభివృద్ధి ముఖ్యమా లేక రాష్ట్ర మంతా అభివృద్ధి ముఖ్యమా అని ప్రతి గడపలోనూ చర్చ జరిగేలా చేయాలని విశాఖ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారని అన్నారు. పాదయాత్రలో ఉత్తరాంధ్ర వాసుల ఆకాంక్షలను తెలియజేయాలని, పాలనా వికేంద్రీకరణతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని, ఇప్పుడు మేలుకోకుంటే మరోసారి రాష్ట్రం విడిపోయే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరికీ తెలిసేలా చేయాలని సామావేశంలో తీర్మానించారని తెలిపారు. మూడు ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సమావేశంలో వక్తలు తెలియజేశారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మూడేళ్ళుగా వృద్ధి పథంలో దూసుకుపోతుందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆర్థిక మందగమనం, వరుసగా రెండేళ్ళ పాటు కరోనా సంక్షోభ పరిస్థితులను అధిగమించి గత మూడేళ్ళలో రాష్ట్ర ఆర్థిక నికర విలువ 37.28 శాతం మేర పెరిగిందని అన్నారు.

ఉర్రూతలూగించిన దాండియా గార్భానైట్ 2022

విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:దాండియా వేడుక ఉర్రూతలూగించింది. లబ్బీపేట,ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్ గార్భా,దాండియా నైట్ 2022 మెగా ఈవెంట్ ఆదివారం జరుగ్గా,చిన్నారుల మొదలు,యువత వారికి ధీటుగా పెద్దలు తమదైన ప్రతిభను ప్రదర్శించారు. క్రియేటివ్ సోల్ కల్చరల్ సొసైటీ నేతృత్వంలో వరుసగా మూడు సంవత్సరాలుగా నగరంలో దాండియా వేడుక జరగ్గా,కరోనా నేపథ్యంలో గత రెండు సంవత్సరాలుగా నగరంలో నిర్వహించలేదు. ఈ సంవత్సరం నిర్వహించిన మెగా ఈవెంట్ అదరహో అనిపించింది. దాండియా,గర్భా నృత్యాలతో పాటు గుజరాతీ సంగీత కళాకారుల పాటలు,వ్యా కళాకారులు వీనుల విందైన సంగీతం అబ్బుర పర్చాయి. కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతులు,హోరెత్తించే వాద్యాలతో మెగా ఈవెంట్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. చిన్నారుల ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది. సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మీనా,నేహా జైన్ విజేతలను దాండియా కింగ్,దాండియా క్వీన్,గార్భా రాజా,గార్భా రాణి పేరిట బహుమతులను అందచేశారు. మహిళలు,పురుష విభాగం నుండి వేర్వేరుగా మంచి వస్త్రధారణకు కూడ బహుమతులు అందించారు.సాధారణంగా ఉత్తర బారతదేశానికే పరిమితం అయిన గార్భా,దాండియా నృత్యరీతులను ఆంధ్రప్రదేశ్‌కు పరిచయం చేసే క్రమంలో క్రియేటివ్ సోల్ వర్క్‌షాపు,మోగా ఈవెంట్‌ను నిర్వహించామని క్రియేటివ్ సోల్ వ్యవస్థాపకులు సుమన్ మీనా, నేహాజైన్ ఈ సందర్భంగా తెలిపారు. కళలతో దేశ సమైక్యతను చాటేలా గుజరాతీ,రాజస్థానీ పడతుల కార్యక్రమానికి నగర వాసులు మంచి సహకారం అందిస్తున్నారన్నారు.విజయవాడ యువతీ యువకుల కోసం ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం 15 రోజుల పాటు దాండియా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో గుర్తింపు కల్గిన శిక్షకులను రప్పించామని సుమన్ మీనా తెలిపారు. ప్రదర్శన కారుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తూ,ఉత్సాహభరిత ప్రదర్శనలను ప్రోత్సహించే క్రమంలో నిపుణత ప్రదర్శించిన కళాకారులకు బహుమతులను అందిస్తున్నామని నేహా జైన్ పేర్కొన్నారు. దుర్గాదేవికి మహిషాసురినికి మధ్య జరిగే యుద్దానికి ప్రతీకగా ఉత్తర భారతదేశంలో దాండియా ఆడతారని, అమ్మవారికి హారతి ఇచ్చే ముందు చిన్నా,పెద్ద కలిసి ఈ నృత్యం చేస్తారని నిర్వాహకులు వివరించారు.